ప్రజాశక్తి

# యాక్ట్ ఫైబర్ 100 ఎంబిపిఎస్ ప్లాన్

- కొత్తగా లక్ష కనెక్షన్లు లక్ష్యం
- సిఇఒ బాల మల్లాది వెల్లడి

ప్రజాశక్తి-బిజినెస్ బ్యూరో

ఆప్టికల్ ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ టెక్నాలజీని అందిస్తున్న ప్రముఖ సంస్థ అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ (యాక్ట్) హైదరాబాద్‌లో 100 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో 100 ఎంబిపిఎస్ ప్లాన్‌ను యాక్ట్ గ్రూపు సిఇఒ బాల మల్లాది మల్లాది ఆవిష్కరించారు. నగరంలోని బీమ్ ఫైబర్‌ను తాము కొనుగోలు చేశామని, ఇకపై యాక్ట్ ఫైబర్ నెట్‌గా వ్యవహరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 5, 20, 100 ఎంబిపిఎస్‌ల నూతన ప్లాన్ల ధర రూ.650 నుంచి ప్రారంభమవుతుందన్నారు. కాగా 4, 15 ఎంబిపిఎస్‌లో ఉన్న వారు 5, 20 ఎంబిపిఎస్‌లోకి ఆటోమెటిక్‌గా వచ్చే ఏప్రిల్ ఒకటో తేది నుంచి అప్‌గ్రేడ్ అవుతారని పేర్కొన్నారు.

గత మూడేళ్లలో బ్రాడ్‌బ్యాండ్ రంగం 3 శాతం చొప్పున పెరుగుదల నమోదు చేసుకుంటే తమ కంపెనీ మాత్రం 43 శాతం చొప్పున పెరిగిందన్నారు. కాగా ప్రస్తుతం తమకు 6.5 లక్షల ఖాతాదారులున్నారని చెప్పారు. నీరు, విద్యుత్ ఎలా తప్పనిసరి అయ్యాయో నేడు ఇంటర్నెట్ కూడా అదే స్థాయికి చేరిందన్నారు. వచ్చే ఏడాది కల్లా కొత్తగా లక్ష మంది నూతన ఖాతాదార్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2013లో రూ.500 కోట్ల టర్నోవర్ సాధించామని చెప్పారు.